-వార్త మెయిన్‌లో

సిపిఐ అభ్యర్థి గాలి చంద్రను గెలిపించండి

- ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులేసు
- భారీ ప్రదర్శనతో నామినేషన్ దాఖలు చేసిన గాలి చంద్ర

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 23, ఏప్రిల్ 2024 | 8 పేజీలు

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: దేశాన్ని రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఇండియా కూటమి బలపరిచిన సిపిఐ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి బుక్కే విశ్వనాథ నాయక్ తరపున రాజంపేట పాత బస్టాండు, రామ్ నగర్ తదితర ప్రాంతాలలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సిపిఐ ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. అడుగడుగునా బ్రహ్మ రథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ఏమి చేశావని మళ్లీ నువ్వే వస్తావు అని నిలదీశారు. విభజన హామీలను తుంగలో తొక్కేశావని నిప్పులు చెరిగారు. కనీసం ఒక్క రోడ్డు కూడా వేయలేదన్నారు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి తెచ్చావని విమర్శించారు. సంక్షేమ పథకాలు ఎత్తేసిన దుర్మార్గ పాలన నీదని విమర్శించారు. అప్పులు చేయడంలో ప్రపంచ రికార్డు సాధించావన్నారు. బిజెపి ఎన్ డి ఏ కూటమిని ఓడించకపోతే బిజెపి పార్టీ దేశంలో రాజ్యాంగాన్ని ఉంచదన్నారు. 10 సంవత్సరాల కాలంలోనే దేశమంతా మతోన్మాద చర్యలు పెరిగిపోయాయన్నారు. భోగస్ సర్వేల పేరుతో ఓటర్లను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. బోగస్ సర్వేలను నమ్మవద్ద న్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయా యన్నారు. ఒక పరిశ్రమనైనా ఏర్పాటు చేశావా అని నిలదీశారు. 25 కు 25 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్ర మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తానన్న పరిస్థితి ఇప్పటికీ సాధించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాంచన్ దొర నీ కాళ్లు మొక్కుతా అంటూ ఢిల్లీకి పోయిన ప్రతిసారి బిజెపి ప్రభుత్వం ముందు మోకరిల్లు తున్నారని విమర్శించారు. రాష్ట్రానికి రాజధాని ఎక్కడో ఇప్పటికీ తెలియని దుర్భర పరిస్థితి తెచ్చావని విమర్శించారు. యువతను మత్తు పదార్థాలకు బానిసలా చేశావన్నా రు. సిపిఎస్ రద్దు చేస్తానని ఉద్యోగస్తులను నమ్మించి నిలువునా మోసం చేశావని విమర్శించారు. సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు టి రాధాకృష్ణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవికుమార్, సిపిఐ రాజంపేట నియోజకవర్గ కార్యదర్శి ఎం శివరామకృష్ణదేవరా, సహాయ కార్యదర్శి ఎంఎస్ రాయుడు, సికిందర్ ,రైల్వేకోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, మండల కార్యదర్శులు కేశం ప్రసాద్ (చిట్వేల్),దార్ల రాజశేఖర్ (రైల్వేకోడూరు), సి నాగమ్మ (ఓబులవారిపల్లి), డిహెచ్ పిఎస్ నాయకులు మోడీ శివయ్య తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలపై జిల్లా అధికార బృందం తనిఖీ

అనిమియా నివారణ ప్రభుత్వం లక్ష్యం

విశాలాంధ్ర -కడప : మండలంలోని ఖాజీపేట పీహెచ్ సి పరిధిలోని సి. కొత్తపేట ఆరోగ్య సేవలపై జిల్లా బృందం తనిఖీ నిర్వహించినట్లు జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం తెలిపారు. జిల్లా వైద్య అధికారి కార్యాలయం నుంచి జిల్లా ఘనంక అధికారి రమేష్ రెడ్డి అధ్యక్షన డి పి ఒ నారాయణ, డి పి హెచ్ ఎన్ ఒ అరుణ కుమారి, డి ఎస్ ఒ హరినాథ్ కూడిన బృందం ప్రజలకు అందుచున్న ఆరోగ్య సేవలపై చెక్కులిస్ట్ ప్రకారం తనిఖీ నిర్వహించారు. ముఖ్యంగా పునరుత్పత్తి శిశు ఆరోగ్యం పోర్టల్ లో నమోదు చేసిన లబ్ధిదారులకు సేవలు అందించారా రికార్డు లో నమోదు చేసిన సేవలు పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన గర్భిణీలకు బృందం సభ్యుల సమక్షంలో రక్త పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి లో కాన్పు పై అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో కిశోర బాలికల హెచ్ బి పరీక్షలు నిర్వహించి ఫలితాలు నమోదు చేశారు. రక్త హీనత ఎక్కువగ ఉంటే కలిగే నష్టాల పై విద్యార్థులకు అవగాహనా కల్పించారు హెచ్ ఎంఐ ఎస్ పోర్టల్ సేవలను రికార్డులతో సరిచూసి సూచనలు చేశారు. డాక్టర్ ముబీన్ గర్భిణీలకి -4లో

శివధనుర్భంగాలంకారంలో శ్రీరామచంద్రమూర్తి రాజసం

విశాలాంధ్ర- కడప : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం ఉదయం శివధనుర్భం గాలంకారంలో శ్రీ కోదండ రాముల వారి రాజసం భక్తులకు కనువిందు చేసింది. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహార తులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. స్వయంవరం సమయంలో శ్రీరాముడు శివుని విల్లును విరిచి సీతమ్మవారిని వివాహమాడే ఘట్టాన్ని గుర్తుచేసేది శివధనుర్భంగాలంకారం. సీతా రాముల కల్యాణం రోజున ఉదయం ఈ అలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా..

-వార్త మెయిన్‌లో

శ్రీ సీతారాముల కల్యాణం

వేలాదిగా హాజరైన భక్తులు- భక్తులందరికి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం, ముత్యంతో కూడిన తలంబ్రాల పంపిణీ

మానవ మనుగడకు ధరిత్రి అమ్మ వంటిది

విశాలాంధ్ర-వేంపల్లె: మానవ మనుగడకు ధరిత్రి అమ్మవంటిదని ప్రిన్సిపల్ చెరసాల యోగాంజనేయులు పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారంగా స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భూమి మన అందరిదీ అందులో మానవులతో పాటు సమస్త ప్రాణకోటి జీవించే అర్హత కలిగి ఉన్నది నేడు విస్తరిస్తున్న నగరీకరణ కారణంగా పచ్చని అడవులు క్షీణించిపోతూ , అరుదైన జీవజాతులు,వన్యప్రాణులు కనుమరు గౌవు తు, జీవ సమతుల్యత క్షీణించిపోతూ ,పర్యావరణ పరిరక్షణ ప్రమాదంలోనికి వెళుతుందని దీనికి కారణం మనిషి స్వార్థమని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ధరిత్రి అమ్మలాంటిదని అటువంటి ధరిత్రి ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని ఉద్బోధించారు. డాక్టర్ మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ భూమిని సారవంతం చేసి ఉదాహరణ ద్వారా తెలియ చేస్తూ భూమిని సారవంతం చేసుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నదని తెలిపారు కార్యక్రమంలో వాలంటీర్లు , విద్యార్థులు మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ధరిత్రి పట్ల ప్రతిజ్ఞ చేయబూని ధరిత్రిని కాపాడుకొనుటలో అందరి బాధ్యతను స్మరించుకున్నారు.

చంద్రబాబు తోనే రాష్టానికి పునర్ వైభవం

కడప టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేష్

విశాలాంధ్ర - మైలవరం : మాజీ ముఖ్య మంత్రి చంద్ర బాబు తోనే రాష్టానికి మళ్ళీ పునర్ వైభవం వస్తుందని కడప టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి, జమ్మలమడుగు కూటమి అభ్యర్థి మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తొర్రివేము ల గ్రామంలో మల్లెల గురివిరెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 100 కుటుం బాలు భూపేష్, ఆదినారాయణ రెడ్డిల సమక్షంలో టీడీపీలో చేరారు. అలాగే కల్లుట్ల పుల్లారెడ్డి ఆధ్వర్యంలో 40 కుటుంబాలు, కర్మల వారిపల్లె పుల్లారెడ్డి ఆధ్వర్యంలో 20 కుటుంబాలు టీడీపిలో చేరారు. ఈ సందర్భంగా భూపేష్, ఆదినారాయణ రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్రములో అవినీతి, అప్పులు ఎక్కువై రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిం దని ఆరోపించారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యపడుతుందని తెలిపారు. రానున్న ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి భూపేష్ కు సైకిల్ గుర్తుకు, ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి కి కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని రమణ రెడ్డి, సూర్యాపేద్దిరాజు, గురివిరెడ్డి, మల్లెల రవీంద్ర రెడ్డి ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నేతలు రమణ రెడ్డి, సూర్యాపేద్ది రాజు యాదవ్, కొండయ్య, క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి, మల్లెల రవీంద్ర రెడ్డి,మాజీ సర్పంచ్ శివరామిరెడ్డి, రెగడి పల్లె వెంకటరామిరెడ్డి, నిలికంఠ రెడ్డి, కూటమి నేతలు పాల్గొన్నారు.

నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు రెండవ విడత మంగళవారం నామినేషన్ వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు వెళ్లి వైసిపి యువ సైనికులను అప్యాయంగా పలకరించి మాట్లాడారు.మన సత్తా చాటుకోవాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, విపిఆర్ ఖండ్రిక సహకార సొసైటీ చైర్మన్ కొండూరు సుదర్శన్ రాజు, ఎంపిటిసి పందేటి జనార్దన్ రాజు, కంపరాజు నాగేంద్రరాజు, మాజీ శాప్ డైరెక్టర్ కొండూరు రాజాప్రతా ప్ రాజు,చమర్తి చైతన్యరాజులు హేమనవర్మ వెంట పాల్గొన్నారు.

ముస్లింల ద్రోహి చంద్రబాబు

విశాలాంధ్ర-పులివెందుల: మాజీ సీఎం చంద్ర బాబు ముస్లింల ద్రోహి అని ముస్లిం మైనారిటీల నాయకుడు నూరుల్లాహ్ ఆవేదన వ్యక్తంచేశారు.. స్థానిక బంగారు బజారులో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మతతత్వ పార్టీ బీజేపీ తో జతకట్టిన టిడిపి జనసేన పార్టీల వల్ల రాష్ట్రంలో ముస్లిం మరియు బడుగు బలహీన వర్గాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. రాష్ట్రంలో ఒక్క ముస్లింలకు సీటు కూడా లేని బిజేపీ పార్టీకి ఆరు సీట్లు కేటాయించడం చంద్రబాబు నీఛపు బుద్ధిని ముస్లింలు గమనిస్తున్నారన్నారు. టీడీపీ పార్టీ ఎలాగో అదికారం లోకి రాదు అని గ్రహించిన చంద్రబాబు తన పార్టీ ఎలాగో నాశనం అయిపోతుంది. రాష్టాన్ని కూడా నాశనం చేయాలని చూస్తున్నాడని తెలిపా రు. రాష్టం లో అన్నా తమ్ములా కలిసి మెలిసి ఉంటున్న హిందూ ముస్లింల మధ్య మతకలహాలు సృష్టించి రాష్ట్రాన్ని నాశనం చేయాలని మతతత్వ పార్టీతో జత కట్టార న్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కేటాయించి ఫిజురియంబర్స్ మెంట్ వర్తింప జేయడంతో ముస్లిం విధ్యార్థులు వందల మంది డాక్టర్లుగా ఇంజనీర్లుగా ఉన్న త విద్యావంతులుగా తీర్చి దిద్దారన్నారు. ఇప్పుడు ఆ నాలుగు శాతం రిజర్వేషన్ రద్దు చేస్తాం అని బిజేపీ నాయకులు అమిత్‌షా, కిషన్ రెడ్డిలు ప్రకటిస్తున్నారు. 2014 లో అదికారంలోకి వచ్చిన టీడీపీలో ఒక్క రంటే ఒక్క ముస్లిం కూడా మంత్రి వర్గంలో కనీసం ఒక్క ముస్లింకి మంత్రి పదవి ఇవ్వలేదన్నారు . చంద్రబాబు 2019 ఎన్నికల్లో ఒక్కటంటే ఒక్కటి కూడా ముస్లిం సమాజానికి సీటు కేటాయించలేదని తెలిపారు. చంద్రబాబు..2024 ఎన్నికల్లో సమాఖ్య వ్యవస్థను దెబ్బ తీస్తున్న బీజేపీ పార్టీ తో పొత్తు పెట్టుకొన్న టీడీపీ ముస్లిముల ద్రోహి అని స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. ఇటువంటి నీచబుద్ధిపెట్టుకున్న టీడీపీ పార్టీకి కొందరు ముస్లిం నేతలు సమర్థిస్తూ వారి సేవలను కొనసాగించడం బాధాకరం అని ఆవేదన వ్యక్తంచేశారు.. ఈ కార్యక్రమంలో నూరు బాషా కార్పొరేషన్ చైర్మన్ ఓతూరు.రసూల్..హజ్ కమిటీ డైరెక్టర్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి ఎన్‌డి విజయ జ్యోతి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - బద్వేలు : సోమవారం ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతి నామినేషన్ సందర్భంగా రాధా కృష్ణ కళ్యాణమండపం నుండి కాంగ్రెస్ సిపిఐ సిపిఎం పీసీసీ మాజీ చైర్మన్ తులసి రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిం చడం జరిగింది. ర్యాలీ అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి పీసీసీ మాజీ చైర్మన్ తులసి రెడ్డి సిపిఐ పట్టణ కార్య దర్శి ఎద్దులపల్లి బాలు ఆధ్వర్యంలో ఎన్నికల రిటర్నిం గ్ అధికారి ఆకలి వెంకటరమణకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి తత్తులుగా మారిన వైఎస్ఆర్ కాంగ్రెస్ బిజెపి జనసేన టిడిపి లను ఓడించాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలల్లో రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విభజన చట్టంలో పొందుపరచడం జరిగిందన్నారు రాష్ట్ర విడిపోయిన తర్వాత అధికారపక్షం ప్రతిపక్షం రెండు ఎన్నికల ముందు నిరుద్యోగ యువతీ యువకులకు అనేక హామీలు ఇచ్చి ఎన్నికలు అయిన తర్వాత హామీలు మరిచిపోయారన్నారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్నటువంటి ప్రజలు నిరుద్యోగులు మేధావులు విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే ఈ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ పైన పోరాడుతున్నటువంటి నాయకులను ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వస్తే పరిశ్రమలు ఈ రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందని రాయలసీమ వెనుకబాటుతనానికి ప్రత్యేక ప్యాకేజీ కేటాయించి రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కావున ప్రజలు మేధావులు ఆలోచించి ఇండియా కూటమి అభ్యర్థులను వైయస్ షర్మిలా రెడ్డి ఎంపీగా బద్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతి గెలిపించుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దలపల్లిబాలు పడిగా వెంకటరమణ సిపిఎం పట్టణ నాయకులు నాగార్జున డివైఎఫ్ఐ చిన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి జకరయ్య సిపిఐ సిపిఎం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల కేంద్రములోని కోణంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి యన్. కొండయ్య సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని వ్యాక్సిన్ నిల్వలు, పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మార్చి నెలలో గర్భిణీ స్త్రీలు ఎంతమంది కాన్పు కోసం ఉన్నారో వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిధిలో గర్భిణుల వివరాల నమోదు, ఓపీ తదితర విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారు. ఇన్ పేషంట్స్ వారి గురించి వాకబు చేశారు. తదుపరి ఫార్మసీ స్టోర్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తాపం ఎక్కువ ఉండటం వల్ల వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్, కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటి పానీయాలను అధిక శాతంలో తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవటంతో పాటు సిబ్బంది కూడా తప్పని సరిగా హాజరు కావాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది దీర్ఘకాలిక పేషంట్లకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయాలని, సిబ్బంది తీసుకొవాల్సిన పలు విషయాలపై సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దయ్య, పాల్గొన్నారు.

పాదరక్షలు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని వైయస్సార్ ప్రభుత్వ వైద్య కళాశాలలో లెప్రా ఇండియా" అనే సంస్థ ద్వారా బకరాపురం, నగరిగుట్టప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అంగవైకల్యం కలిగిన 11మంది కుష్టువ్యాధిగ్రస్తులకు పాదాల సంరక్షణ కోసం "సూక్ష్మ కణ రబ్బరు పాదరక్షలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ వీటిని వాడటం వల్ల అరికాళ్ల పగుళ్లు మరియు గాయాల నుండి రక్షణ కలుగుతుం దన్నారు. మెత్తని అనుభూతి కలుగుతుందని శరీర బరువునుసమతుల్యం గా ఉంచుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సౌజన్య నవీన్, డిపిఎమ్ఓ సుబ్బారెడ్డి, సూపరవైజర్ సతీష్ పాల్గొన్నారు.

అజయ్ రెడ్డి సమక్షంలో వైసిపిలోకి 20 కుటుంబాలు

విశాలాంధ్ర - సుండుపల్లి : మండలం లోని భాగంపల్లి పంచాయతీ కుంటలుముందరకు చెందిన స్థానిక టీడీపీ నాయకులు 20 కుటుంబాలను సుగవాసి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో చేర్పించారు. 20 కుటుంబాల సభ్యులు మాట్లాడుతూ మమ్మల్ని స్థానిక టిడిపి నాయకులు తమకు ఇష్టం లేక పోయినా బలవంతంగా కండువాలు కప్పి టిడిపి పార్టీలో చేర్పించారని ఆరోపించారు. మేము తిరిగి మళ్లీ మా నాయకుడు భాగంపల్లి అజయ్ రెడ్డి,ఆదం ప్రోత్సాహంతో సోమవారం రాజంపేట నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి సమక్షంలో వైసిపి కండువాలు కప్పి చేరామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ అజంతరాణి, వైసీపీ సీనియర్ నాయకులు జిల్లా సంయుక్త కార్యదర్శి ఆరంరెడ్డి, వైసిపి మైనార్టీ నాయకుడు రహీం భాషా,ఖాదర్ భాషా,రంగయ్య, మాజీ ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

DAV HIGH SCHOOL - Dr.MVR RTPP TOWN SHIP, YERRAGUNTLA(MANDAL), YSR KADAPA, 516312

e-mail-davrtppkdps2000@gmail.com. Contact-9492407886

Managed by: DAV COLLEGE MANAGING COMMITTEE, Chitragupta Road, New Delhi-110055

ACADEMIC SESSION: 2024-25

Applications are invited from 23.04.2024 to 30.04. 2024 from DAV CBT qualified candidates with Provisional Eligibility Card for the following posts:

Post 1 : Pre Primary/Mother Teachers -03

Post 2 : Primary Teachers (PRT)- 02(Mathematics & Computers)

Final selection will be made on the basis of Demonstration & Subject /Panel Interview held at the respective schools, subject to verification of P.E.C.

Interested candidates may send their resume with Xerox copies of certificates including CTET/TET and P.E.C to the Headmaster DAV HIGH SCHOOL - Dr.MVR RTPP TOWN SHIP, YERRAGUNTLA (MANDAL), YSR KADAPA, 516312 by speed post/courier before 30.04.2024

Manager & Assistant Regional Officer **Headmaster**

మైనార్టీల ద్రోహి కిరణ్ కుమార్: పెద్దిరెడ్డి

రాష్ట్రాన్ని విడగొట్టిన పాపిని శిక్షించండి -మైనార్టీ ఓట్లతోనే సీఎం అయ్యాడు -దేశ సంపన్నులో అన్నదమ్ములు

విశాలాంధ్ర–గుర్రంకొండ: మండలం కేంద్రంలో వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచారం స్థానిక ఎదురుమిట్ట దగ్గర సోమవారం నిర్వహించారు. అందులో పాల్గొన్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్ర విజయవంతంగా సాగిందని ఈనెల 24వ తేదీ ముగుస్తుం దన్నారు. ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రజలకు మోసపూరిత వాగ్దానాలతో ముందుకు వచ్చిందని గతంలో అధికారులు ఉన్నప్పుడు 600 హామీలు ప్రజలకు ఇచ్చి అందులో ఒక్క హామీ కూడా నిర్వర్తించలేదన్నారు. 2014 ఎన్నికలలో చంద్రబాబు నాయుడు కిషోర్ కుమార్ రెడ్డి పై అనేక అనుచిత వ్యాఖ్యలు చేశారని ఎర్రచందన స్మగ్లర్లు మరో వీరప్పనని ఎన్నికల ప్రచారాలు చేశారని. ప్రస్తుతం అతనే ప్రియ శిష్యుడుగా మారారన్నారు. ప్రస్తుతం బిజెపి తరపున పార్లమెంట్ ఎంపీగా పోటీ చేస్తున్న వ్యక్తి రాష్ట్రాన్ని విడగొట్టి పది సంవత్సరాలు అజ్ఞాతంలోకి వెళ్లి ప్రస్తుతం బిజెపితో జట్టు గట్టి మరోమారు పీలేరు నియోజకవర్గం ప్రజలకు మోసం చేయుటకు వస్తున్నాడన్నారు. రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి మిథున్ రెడ్డికి పీలేరు శాసనసభ అభ్యర్థి చింతల రామచంద్ర రెడ్డి కి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలి చైర్మన్ జాకియాఖానం రాష్ట్ర మైనార్టీ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్ రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ హరీష్ రెడ్డి నల్లారి తిమ్మారెడ్డి మండల ప్రత్యేక ఆహ్వానితుడు యోగేంద్ర జడ్పిటిసి ముక్తియర అలీ ఖాన్ అర్బి కె చైర్మన్ జయచంద్ర రెడ్డి నక్క చంద్రశేఖర్ సుధీర్ రెడ్డి ప్రకాష్ రెడ్డి జమీర్ అలీ ఖాన్ సద్దల కుమార్ కుప్పం రజాక్ శ్రీనివాసులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

వైసిపిని వీడి టిడిపిలో చేరిన సోక్కం

విశాలాంధ్ర– మదనపల్లి: మదనపల్లె మండలం కోటవారిపల్లిలో వైసిపి నాయకులు సత్యనారాయణ, వేణుగోపాల్, వార్డ్ మెంబర్ మనోహర్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా షాజాన్ భాష మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలన నుంచి విముక్తి పొందుటకు శుక్కం కుటుంబం మంచి నిర్ణయం తీసుకున్నారని వారికి ఎల్లవేళలా తన సహ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, మున్నా నాయక్, కేశవ, బండి నాయక్, సాగర్, మధుకర్ రెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

విజయాలకు విలువలకు వారధి విజయభారతి

విశాలాంధ్ర–మదనపల్లి: విజయాలకు విలువలకు వారధి విజయభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అని వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఎం శివప్రసాద్ అన్నారు. సోమవారం వెలువడిన వెలువడిన పది ఫలితాల్లో విజయభారతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించి అగ్రస్థానంలో నిలవడం జరిగిందన్నారు. ప్రతి ఏడాది స్టేటు జిల్లా పట్టణ ర్యాంకులు విజయ భారతి కొత్త ఏమి కాదన్నారు. ఇక్కడ విలువల నేర్పించే గొప్ప విద్యాలయం విజయభారతి అన్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న స్థాయిలో ఉండడం ఇందుకు నిదర్శనం అన్నారు. ఉపాధ్యాయులు కృషి విద్యార్థులు పట్టుదల తల్లిదండ్రుల ప్రోత్సాహాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ప్రిన్సిపల్ డాక్టర్ సేతు మాట్లాడుతూ ఏడాది పది ఫలితాల్లో యాస్మిన్ 594/600 తోపాటు 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 77 మంది తెలుగులో 100శాతం మార్కు లు సాధించిన విద్యార్థులు 6 మంది గణితంలో 100శాతం మార్కులు సాధించిన విద్యార్థులు 13 మంది సోషల్ లో 100శాతం మార్కుల సాధించిన విద్యార్థులు ముగ్గురు తోపాటు 100శాతం ఉత్తీర్ణ సాధించడం జరిగిందన్నారు. ఈ ఫలితాలు సాధించిన చిన్నారులకు వారికి పాఠాలు నేర్పిన బోధనా సిబ్బందికి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఏడాది తమ విద్యాసంస్థ ఇటానటి ఉత్తమ ఫలితాలు సాధించడం ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించడం సహజమేనన్నారు. ప్రతి ఏడాది ఫలితాల్లో కార్పొరేట్ దీటుగా విలువలతో కొన్ని విద్య అందిస్తూ సమాజానికి ఉత్తంపూర్ అందించడం మా లక్ష్యం అన్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఇటు దేశానికి సమాజానికి సేవలందిస్తూ మా పాఠశాల పేరును కీర్తింప చేయడం తమకెంతో సంతోషమన్నారు.

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ముస్లింలు

విశాలాంధ్ర–మదనపల్లి: మదనపల్లి టిఎస్ఆర్ కాలనీలో 300 మంది ముస్లిం మైనార్టీలు సోమవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమం భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు కొనసాగుతున్నాయి. విచార కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సిఏఏఎన్ఆర్సి వల్ల ముస్లిం మైనార్టీలు ఎంతగానో నష్టపోతారని అన్నారు. మన రాష్ట్రంలో వైయస్సార్ టిడిపిలో జనసేన లో ముస్లిం మైనార్టీ మోసం చేస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి అరాచక పార్టీలకు చమరగీతం పాడడానికి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

టిడిపి నుండి వైసీపీలో 40 కుటుంబాలు చేరిక



విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు మండలంలోని పప్పానపల్లె గ్రామానికి చెందిన పాలూరు ధనలక్ష్మి ఆధ్వర్యంలో టీడీపీ నుండి వై.యస్.ఆర్.సిపి లోకి 40 కుటుంబలాల వారు చేరుతున్న సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి మాట్లాడు సీఎం జగన్ చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి ప్రజల స్వచ్ఛందంగా వైసీపీ పార్టీలోకి వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పదవ తరగతి ఫలితాలలో బాలికల హవా

విశాలాంధ్ర–రామసముద్రం: మండలంలో సోమవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలదే హవా కొనసాగింది. దిన్నిపల్లె వద్ద ఉన్న మోడల్ స్కూల్లో 89 పరీక్ష రాయగా 87 మంది ఉత్తీర్ణత సాధించారు చందన 600 మార్కులకు 579 సాధించి మండలంలో టాపర్ గా నిలిచింది. గీత 563 లతిక 560 అలాగే కస్తూర్బా 39 మంది పరీక్షలు రాయగా 39 ఉత్తీర్ణత సాధించారు. దివ్య 491 కీర్తన 483 కేసి పల్లి 53 మందికి 45 మంది పాసైనారు కార్తీక్ రెడ్డి 545 రామసముద్రం వందమంది పరీక్ష రాయగా 77 మంది పాసయ్యారు. శైలజ 544 విష్ణువర్ధన్ 516 మట్లవారిపల్లి 58 మందికి 50 మంది ఉత్తీర్ణత సాధించారు నరసింహానాయుడు 545 అఖిల 541 అలాగే చెంబకూరు 138 మందికి 116 మంది ఉత్తీర్ణత సాధించారు త్రిష 571 హర్షి 549 అరికెల 31 మందికి 29 మంది పాసైనారు సౌమ్య 563 శాలిని 542 మార్కులు సాధించారు. వీరిని పలువురు అభినందించారు.

మిట్స్‌లో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర–మదనపల్లె: ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె సందు మదనపల్లె రోటరీ క్లబ్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కర్ణాటక వారి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ రక్త దానము చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత మరియు అవసరం అన్నారు. విద్యార్థులు ఎంతో ఆసక్తితో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 110 మంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పిఆర్వో సతీష, చైతన్య ఆడిటర్, డాక్టర్ తులసిరామ్ నాయుడు, డాక్టర్ చెన్నయ్య, డాక్టర్ రమేష్ బాబు,మెడికల్ ఆఫీసర్ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం: షాజహాన్ భాష

విశాలాంధ్ర–రామసముద్రం: ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని మదనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ భాష పేర్కొన్నారు. ఎన్నికల్లో భాగంగా సోమవారం ఆయన రామసముద్రం మండలంలోని అరికెల మానేవారిపల్లి రాగిమాకులపల్లి పంచాయతీ లలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యేగా సైకిల్ గుర్తుపై తనకు ఎంపీగా కమలం గుర్తుపై నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు .అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యమై ప్రమాదంలో పడిందని మండిపడ్డారు గ్రామాలకు గ్రామాలే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకంగా ఉన్నాయని పేర్కొన్నారు. వైకాపా నుండి గౌని వారి పల్లెకు చెందిన రెడ్డప్ప రెడ్డి టీ గొల్లపల్లి చెందిన రామిరెడ్డి మరికొందరు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని షాజహాన్ భాష సాదరంగా ఆహ్వానించారు. ప్రచార కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌని వారి విజయకుమార్ గౌడ్ కొండూరు నారాయణరెడ్డి కృష్ణంరాజు యాదవ్ రెడ్డివారి ప్రదీప్ రెడ్డి స్థానికం రాజేష్ చిన్న స్వామి మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శివశంకర్ చలపతి నాయుడు సుధాకర్ రెడ్డి మహేష్ రెడ్డి రామకృష్ణారెడ్డి రెడ్డప్ప రెడ్డి కూరగాయల రమణ రెడ్డప్ప బిజెపి నాయకులు ఆనంద్ శ్రీనివాస్ జనసేన నాయకులు విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది తులసి రెడ్డి

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు అసెంబ్లీ నియోజక వర్గానికి కాంగ్రెస్ అభ్యర్థి గుండ్లకుంట శ్రీరాములు సోమవారం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డా.యన్. తులసిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిలా రెడ్డి కడప పార్లమెంటుకు కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేయటంతో పార్టీకి మరింత ఊపు వచ్చిందన్నారు. కడప పార్లమెంట్ అభ్యర్థిగా షర్మిలా రెడ్డి, మైదుకూరు అసెంబ్లీ అభ్యర్థిగా గుండ్లకుంట శ్రీరాములు విజయకేతనం ఎగురవేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో కిశోర్ రెడ్డి,శంకర్, రోశయ్య, అమర్, ఉత్తన్న, వేమ రాజా, రాజు, సుబ్బరాయుడు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

బర్కత్ ఆప్టికల్స్ ప్రొప్రైటర్ నవీన్ కళ్యాణి ప్రభుదాస్

విశాలాంధ్ర–మదనపల్లి: బర్కత్ ఆప్టికల్స్ లో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో ఆదరణ పొందుతున్న చిన్నారులకు ఉచిత కంటి పరీక్షలు చేసి కంటి అద్దములు అందజేశారు. ఈ సందర్భంగా బర్కత్ ఆప్టికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ప్రొప్రైటర్లు నవీన కళ్యాణి ప్రభుదాస్ మాట్లాడుతూ తోటి వారికి తోడ్పడులనే సూక్తిని అక్షరబద్ధంగా పాటిస్తూ సేవ చేస్తూ నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్నా మని అన్నారు. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో ఆదరణ పొందుతున్న విద్యార్థిని ప్రేమీలకు మరియు వెంకటేశ్వర ప్రసాద్ కు ఉచిత కంటి పరీక్షలు చేసి కంటి అద్దములు అందజేయడం చాలా సంతోషకరము గా ఉన్నది. నిరుపేదలకు మరియు నిరాదరణ గురైన వారికి ఉచితంగా కంటి పరీక్షలు చేయబడును.. అని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సంస్థ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే తనయుడు బాబ్జీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రాష్ట్రంలో మళ్లీ జగన్‌మోహన్ రెడ్డి అధికారం లోకి వస్తే అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే వస్తాయని మళ్లీ వాలంటరీ ద్వారా పింఛన్లు సచివాలయం ద్వారా గ్రామ స్వరాజ్యం ద్వారా ప్రజలకు సేవలో అధికారులు కూడ ఉంటారని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘు రామిరెడ్డి తనయుడు అశోక్ కుమార్ రెడ్డి(బాబ్జి), జడ్పీటీసీ ముత్యాల రామ గోవిందా రెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, సహకార సంఘం చైర్మెన్ సుబ్బారెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు మేకల రత్న కుమార్ యాదవ్, విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ గొర్లవీటి సుబ్రమణ్యంతో కలిసి సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేపట్టారు. మీ కుటుంబంలో మేలు జరిగి ఉంటేనే వైకాపా ప్రభుత్వానికి ఓటు వేయాలని చెప్పిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిదే అన్నారు. ఈ కార్యక్రమంలో పాలగిరి, శెట్టిపల్లెనాగేశ్వర్ రెడ్డి, కొండా వెంకట్రామిరెడ్డి, రామగురివిరెడ్డి, జోగయ్య, సుబ్బారెడ్డి, సిద్ధారెడ్డి, బండి సుబ్బరాజా, అలీవర్ పాల్గొన్నారు.

పుట్టా సమక్షంలో పలు కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని గొర్లవీడు పంచాయతీ పొండ్ల చెన్నుపల్లె గ్రామానికి చెందిన 25 కుటుంబాలు బ్రహ్మంగారి మఠం టీడీపీ సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్డీఏ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పుట్టా సుధాకర్ యాదవ్ పార్టీ కండువా కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉండి తగిన గుర్తింపు ఇస్తానని ఆయన తెలిపారు. తన విజయం కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని అన్నారు.

పీలేరు ఆత్మగౌరవాన్ని పెద్దిరెడ్డి కాళ్ల వద్ద తాకట్టు పెట్టారు:. నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి.

విశాలాంధ్ర-పీలేరు:- ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పీలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఆత్మగౌరవాన్ని మంత్రి పెద్దిరెడ్డి కాళ్ల వద్ద తాకట్టు పెట్టారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆరోపించారు.పీలేరులో సోమవారం ఉదయం జరిగిన కార్యకర్తల సమావేశంలో తనకు బి ఫారం అందజేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పీలేరు అసెంబ్లీ వైసిపి అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి పాదాభివందనం చేశారు.ఈ సంఘటనపై కిషోర్ తీవ్రంగా స్పందించారు. దశాబ్దాలుగా ఘన చరిత్ర కలిగిన పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న చింతల, తాను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచినా పెత్తనం అంతా పెద్దిరెడ్డి కుటుంబం చేతుల్లో పెట్టి కీలుబొమ్మగా మారిపోయారన్నారు. చిన్న చిన్న విషయాలలో సైతం మంత్రి పెద్దిరెడ్డి కుటుంబ పెత్తనాన్ని ప్రోత్సహిస్తూ పీలేరు నియోజకవర్గ ప్రజల ఆత్మాభిమానాన్ని, ఆత్మ గౌరవాన్ని వారి వద్ద తాకట్టు పెట్టేసారన్నారు.స్వాభిమానం, సొంత వ్యక్తిత్వం లేని వారికి ఎందుకు ఓటేయాలో ప్రజలు ఆలోచించుకోవాలని కిషోర్ పిలుపునిచ్చారు.ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, తన సోదరుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పదవతరగతి ఫలితాల్లో గౌతమ్ స్కూల్ మండల ఫస్ట్

విశాలాంధ్ర-గాలివీడు: 2023-24 సంవత్సరం పదవతరగతి ఫలితాల్లో గౌతమ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి జి.మౌనిక(592) మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యధిక మార్కులతో చరిత్ర సృష్టించిన గౌతమ్ పాఠశాల విజయంపై యాజమాన్యం సైజు థామస్, పింటో ఇమ్మనుయల్ హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ తమ పాఠశాలలో 22 మంది విద్యార్థులు 500 కుపైగా మార్కులు సాధించగా, 12 మంది విద్యార్థులు 550 కుపైగా మార్కులతో ప్రతిభ చటారన్నారు. వారిలో ముస్కాన్(585), బి.ఉమేష్(574), టి.శ్రీనువాసులు రెడ్డి(571), బి.తనుజారెడ్డి (570), బి.శ్రీకాంత్ రెడ్డి(568), డి.భవిత(566), డి.విజయ్ భాస్కర్ (565), ఎమ్.అభినయ్ శ్రీ(564), ఎస్.అబ్దుల్ కలాం(563), ఎస్. రీహాన్(558), నిహారిక (558) మార్కులను సాధించి అత్యుత్తమ ప్రదర్శనతో మెరుగైన ఫలితాలు సొంతం చేసుకోవడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.

పదో తరగతిలో వివేకానంద విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర -పులివెందుల: స్థానిక వివేకానంద పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి వేలూరు జనార్థిని ప్రతిభ చాటారు. సోమవారం పదో తరగతి పరీక్ష ఫలితాలు వెల్లడైన విషయం తెలిసింది. పరీక్షల్లో జనార్థిని 573 మార్కులు సాధించారు. తం డ్రి వేలూరు మహేశ్వర్ రెడ్డి పోద్భలంతో ఈ మార్కులు సాధించినట్లు జనార్ధిని ఈ సందర్భంగా తెలిపారు

సుగవాసి ప్రసాద్ బాబు ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలం పొలిమేరపల్లె గ్రామంలో పోల్ రెడ్డి శ్రీని వాసులరెడ్డితో కలిసి రాజంపేట టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యం సోదరుడు రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై మాఅన్న రాజంపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంకు తమ సంపూర్ణ మద్దతు ఇచ్చి రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పోలిమేరపల్లి గ్రామంలో 200 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిక సుండుపల్లి మండలం పొలిమేరపల్లి గ్రామ పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాజంపేట అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంకి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కుమారుడు,నల్లారి నిఖిలేష్ రెడ్డి, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా పోలిమెరపల్లి గ్రామపంచాయతీ తెలుగు దేశం పార్టీ నాయకులు పోలిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 కుటుంబాలకు పైగా వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది.

ప్రజలు చంద్రబాబును నమ్మే పరిస్థితి లేదు

ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రాష్ట్రంలో కూటమి పార్టీని, చంద్రబాబు నాయుడుని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడం మాట మీద నిలబడని నాయకునిగా చరిత్రలో నిలిచిపోతారని నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వైకాపా అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన వీరబ్రహ్మేంద్ర స్వాములవారిని, పోలేరమ్మను దర్శించుకొని అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మన రాష్ట్రానికి పట్టిన శనిగా చంద్రబాబు ఉన్నారని, ప్రజలంద రూ బాగుండాలని కోరుకున్న ఏకైక వ్యక్తి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, కులమతాలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఆయనదే అన్నారు. 24వ తేదిన ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తాను నామినేషన్ వేయడం జరుగుతుందని బ్రహ్మం గారి ఆశీస్సు లు ఎల్లవేళలా ఉండాలని ఆయన సన్నిధిలోకి రావడం జరిగిందని తెలిపారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ సిబ్బంది స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈయన వెంట రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గొర్లవీటి సుబ్రమణ్యం, సంక్రాంతి రమణయ్య, రాజేష్, సురేష్, రామయ్య, లక్ష్మి, నరసయ్య అనంతరం ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు అశోక్‌కుమార్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

కాంగ్రెస్ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయి

విశాలాంధ్ర-రాయచోటి: ఆర్ఎస్ఎస్ సంస్థ నుంచి ఉద్భవించిన మతతత్వ పార్టీ బిజెపిలో పొత్తు పెట్టుకున్న తెలుగుదేశం పార్టీ, తొత్తుగా మారిన వైకాపాకు ఓటుతో బుద్ధి చెప్పడానికి నేడు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాయచోటి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అల్లాబకష్ అన్నారు. కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని బండ్లపెంట పూల తోట మాదిగ పల్లె లో అయన కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్బంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో ఏ వీధి చూసిన, బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి స్పందన ఉందని ఆయన చెప్పారు.బిజెపి దత్తపుత్రులు జగన్, బాబు పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంతయ్యే రోజులు దగ్గర పడ్డాయని, అన్నమయ్య జిల్లాలోని ఎంపీ తో పాటు అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే ఇల్లు లేని వారికి ఐదు లక్షలతో ఇంటి నిర్మాణం, మహిళా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేద ఇంటికి మహిళలకు సంవత్సరానికిఒక లక్ష రూపాయలు నగదు బదిలీ, కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య, యువ వికాసం ద్వారా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2. 25 లక్షల ఉద్యోగులు భర్తీ, ఉపాధి హామీ పథకం కూలి రోజుకి 400 రూపాయలు కనీస వేతనం, వృద్ధులకు, వితంతువులకు నెలకు నాలుగు వేల రూపాయలు పెన్షన్ వికలాంగులకు నెలకు 6000 రూపాయలు పెన్షన్, రైతులకు2 లక్షల వరకు రుణమాఫీ, రైతులకు పంట పెట్టుబడి మీద 50% లాభంతో మద్దతు ధర అంతేకాదు ఆంధ్రప్రదేశ్ కు 10 సంవత్సరాలు ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి అల్లా బకష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బరుగు మంజునాథ, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అమీర్ భాష, డిసిసి జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అలీ ఖాన్, కాంగ్రెస్ అన్నారు.కాంగ్రెస్పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షా ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సోమవారం ప్రకటించిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రొద్దుటూరులోని శ్రీ చైతన్య విద్యార్థులు విజయభేరి మోగించారు. ఎస్.అభినయ్ 597మార్కులతో జిల్లాలో అగ్రస్థానంలో నిలిచాడు. సి.శాన్వి, డి.శాన్విలు 596మార్కులు సాధించారు. కే.ఈహారిక 595 మార్కులు సాధించింది. 590మార్కులు ఆపైన మొత్తం 20మంది అని శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం నాగిరెడ్డి తెలిపారు. ఇంతటి ఘన విజయానికి కారణం మైక్రో లెవెల్ టీచింగ్ మరియు ఎప్పటికప్పుడు పిల్లలకు ఏదైనా సబ్జెక్టులలో సందేహాలు ఉంటే అర్థమయ్యేటట్లు చెప్పడం, ప్రాక్టీస్ టెస్టు పేపర్లు పెట్టడం ఎప్పటకప్పుడు పిల్లలు ఎలా చదవాలో గైడెన్స్ ఇవ్వడం, హ్యాండ్ రైటింగ్‌లో పిల్లలను తీర్చి దిద్దడం, ఇలా అన్ని రకాలు గా పిల్లలను తీర్చిదిద్దడం వల్ల ఇంతటి ఘన విజయం సాధించామని ఆయన తెలిపారు. ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మరియు అధ్యాపకేతర బృందానికి అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ మురళీ, ప్రిన్సిపాల్ వినోద్‌కుమార్ మరియు ఇంచార్జ్‌లు సుధాకర్, నాగేంద్ర, వినయ్, వరలక్ష్మి మరియు ఉపాధ్యాయేతర బృందం పాల్గొని అభినందనలు తెలియజేశారు.

వైసీపీకి 'అంబటి' రాజీనామా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామానికి చెందిన మాజీ ప్రభుత్వ సలహాదారు అంబటి కృష్ణారెడ్డి సోమవారం తన వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబుకు రాజీనామా పత్రాన్ని సమర్పించినట్లు అంబటి తెలిపారు. తనతో పాటు తిప్పలూరు గ్రామ సర్పంచ్ అంబటి పార్వతమ్మ కూడా వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా సుదీర్ఘకాలం వైఎస్ కుటుంబం వెంట నడిచిన అంబటి తిప్పలూరులోని తన స్వగృహం ముందు భాగాన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేసుకున్నారంటే వైఎస్ కుటుంబ విధేయుడు అంబటి అని చెప్పకతప్పదు. ఆయన త్వరలోనే ఏ పార్టీలో చేరేది ప్రకటించనున్నట్లు తెలిసింది.

.. అధికార బృందం తనిఖీ

(మొదటి పేజీ తరువాయి) రక్త హీనత గురించి వివరించారు. మునగాకు, గోంగూర, బెల్లం తో చేసిన పిండివంటలు ,రాగి పిండి తో చేసిన వంటలు తినడం వలన హెచ్ బి పెరుగుతుంది. డాక్టర్ అయేషా సుల్తాన, ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం తనిఖీ డేటా ని సమాకూర్చి సరిచేశారు ఆత నోడల్ ఆఫీసర్ అరుణ కుమారి శోభన్ బాబు, క్రిష్ణ ప్రియ, ఆరోగ్య కార్యకర్తలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు, ఆశలు పాల్గొన్నారు.

త్వరలోనే డబుల్ ఇంజన్ సర్కార్: చమర్తి

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట పట్టణ శివారులోని కళాంజలి కళ్యాణమండపం నందు ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ సీనియర్ నాయకులు కొండూరు శరత్ కుమార్ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశా నికి హాజరతెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ,జనసేన పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు, ఎంపీ అభ్యర్థి కుమారుడు నిఖిల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రాజంపేటకు తీరని అన్యాయం చేశారని,జిల్లా కేంద్రం,మెడికల్ కళాశాల తరలించడంతో పాటు ఈ ప్రాంత అభివృద్ధి పై అధికార పార్టీ నాయకులు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని గుర్తు చేశారు. దోచుకోవడం,దాచుకోవడం తప్ప అభివృద్ధి చేయడం వైసిపి నాయకులకు చేతకాలేదని విమర్శించారు. అన్నమయ్య ప్రాజెక్ట్ తెగిపోయి అతి తీవ్రంగా నష్టపోతే,కనీసం వారిని ఆదుకోలేదని, సాక్షాత్తు ముఖ్యమంత్రి పర్యటించి హామీ ఇచ్చినా నేటికి ఒక్క పక్కా గృహాన్ని కూడా కట్టించిన పాపాన పోలేదన్నారు.అదే విధంగా డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటు అవుతుందని, తద్వారా రాష్ట్ర అభివృద్ధితో పాటు, రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి తో పాటు పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రాన్ని కూడా అభివృద్ధి పథంలో నడిపేందుకు అవకాశం ఉంటుందని అయన విశ్వాసించారు.ఈ సందర్భంగా పెద్దలు స్వర్గీయ కొండూరు రామరాజు సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ,భారతీయ జనతా పార్టీ,జనసేన పార్టీల ముఖ్య నేతలు,నాయకులు, కార్యకర్తలు కొండూరు వారి అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సి-2024లో నాగార్జున మోడల్ స్కూల్ ఫలితాలు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : (22.04. 2024న) విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో అత్యున్నత ఫలితాలు సాధించుటకు కృషి చేసిన నాగార్జున మోడల్ స్కూల్ విద్యార్థులకు మరియు ఉపాధ్యాయ బృందానికి విద్యాసంస్థల ఛైర్మెన్ .యం. శివశంకర్ రెడ్డి డైరెక్టర్ . శ్రీదేవి గార్లు హార్థిక శుభాకాంక్షలు తెలియ జేశారు. 590 / 600 కు పైగా మార్కులు సాధించినవారు. ఆర్. సహన 593, టి.వెంకట దీపిక 592, ఎస్. నిఖిల్ 592, ఎస్. అఫ్రా ఐమన్ 591, బి.ప్రజ్ఞ 591, జి. గీతికానందన 590, సాధించారని తెలిపారు. హాజరైన 400 మంది విద్యార్థులలో 580 (97%) కి పైన 540 (90%) కి పైన 500 (83%) కి పైన 51 మంది 230 మంది 326 మంది పరీక్షకు హాజరైన వారిలో 58% (100 మందికి 58 మంది) విద్యార్థులు 90% మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. మరియు 500 మార్కులు పైగా 82% మంది అనగా 326 మంది ఉండడం గమనార్హం. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి. కృష్ణవేణి మరియు హెడ్మాస్టర్స్ శ్రీ యస్.యం. బాషా, శ్రీ. వీరశివగార్లు మాట్లాడుతూ నాగార్జున మోడల్ స్కూల్ కీర్తిని మరొకసారి నిరూపించిన ప్రతి విద్యార్థికీ, వారి తల్లిదండ్రులకు తమ అభినందనలు తెలిపారు.

వరద వెంట నడుస్తాం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వరద వెంట నడుస్తానని, ప్రొద్దుటూరులో టీడీపీ జెండా ఎగురవేస్తా అని మాజీ కౌన్సిలర్ సీతారామిరెడ్డి తెలిపారు. సోమవారం మాజీ కౌన్సిలర్ సీతా రామిరెడ్డి స్వగృహంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరద రాజుల రెడ్డి, నంద్యాల కొండారెడ్డి,ఇతర నాయకులు ఆయన్ను కలిశారు. వరదరాజుల రెడ్డి చేపట్టే అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటానని, ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తానన్నారు.

మేడేను విజయవంతం చేయండి!

విశాలాంధ్ర -రాజంపేట: మే 1వ తేదీన జరుగనున్న ప్రపంచ కార్మిక దినోత్సవం 138వ మేడేను అన్నమయ్య జిల్లా అంతటా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మల రామకృష్ణ, యం. సాంబశివ కోరారు. సోమవారం రాజంపేట ఏఐటీయూ సీ కార్యాలయంలో రాజంపేట ఏఐటీయూసీ పట్టణ సమితి సమావేశం సికిందర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పరిశ్రమల్లో, కార్ఖానాల్లో పనిచేస్తున్న కార్మిక వర్గానికి పని గంటలు లేకుండా,కనీస సౌకర్యాలు లేకుండా శ్రమకు తగ్గ ఫలితం లేకుండా యాజమానులు కార్మికుల దగ్గర వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని పని గంటలు 10,12,24 కాకుండా 8 గంటల పనిదినాలు కావాలని శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వాలని 1886 మే 1 న అమెరికాలోని చికాగో నగరంలో హే మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున కార్మిక వర్గం పోరాటం ప్రాణ త్యాగాలు చేసిన ఫలితంగా 8 గంటల పనిదినాలు సంపాదించుకున్నా రని తెలిపారు.తరువాత కార్మిక వర్గం పోరాటాల ఫలితంగా అనేక కార్మిక చట్టాలు సంపాదించుకున్నారని తెలిపారు.నాటి నుంచి నేటి వరకు కార్మికుల సమస్యలు పరిష్కారానికి, కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ సాధనకోసం సమరశీల పోరాటాలు ఏఐటీయూసీ నిర్వహిస్తున్నదని తెలిపారు. కానీ నేడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత పదేళ్లుగా కార్మిక వర్గం సంపాదించుకున్న చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ల ప్రయోజనాలు కోసం పార్లమెంటులో చట్టాలు మార్పు చేస్తూ కార్మిక శ్రమను దోచుకుంటున్నారని వారు విమర్శించారు.కార్మిక హక్కుల కావరాస్తూ కార్మికోద్యమాలను పోలీసులు చేత అనిచివేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నాయని కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బీజేపీ వైసిపి లకు వ్యతిరేకంగా కార్మిక వర్గం రానున్న ఎన్నికల్లో పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. ఎస్ రాయుడు, ఏఐటీయూసీ రాజంపేట పట్టణ కార్యదర్శి సికిందర్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి చంద్ర,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులకు అండగా నిలవండి

మాజీ మంత్రి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆది సతీమణి అరుణమ్మ పిలుపు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి అండగా నిలవడం ద్వారా రాష్ట్రంలో సుపరిపాలన స్థాపనకు అవకాశం కల్పించాలని మాజీమంత్రి, జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి సతీమణి అరుణమ్మ పిలుపునిచ్చారు. సోమవారం పురపాలిక పరిధిలోని 5, 6, 7 వార్డులలో కూటమి శ్రేణులు, పలువురు తోడు కోడళ్లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి గడప వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వ ఏర్పాటుతో చేకూరు ప్రయోజనాలను వివరించారు. కూటమి పార్టీల సారధ్యంలోని టీడీపీ ప్రభుత్వ ఏర్పాటుతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని గుర్తుచేశారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం 20ఏళ్ల పాటు వెనక్కి వెళ్లిందని వారు గుర్తు చేశారు. కమలం గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆది నారాయణ రెడ్డిని, సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఎంపీగా భూపేష్‌రెడ్డిని గెలిపించాలని అరుణమ్మ అభ్యర్థించారు. ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా ముందుకు సాగారు. ఈ సందర్భంగా కూటమి శ్రేణులు తేనేటి విందు, అల్పాహారం ఇచ్చేందుకు పోటీలు పడ్డారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఇన్‌చార్జి మేకల జగన్‌మోహన్‌రెడ్డి, టీడీపీ పట్టణ బాధ్యులు సంజీవరెడ్డి, జనసేన కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్, టీడీపీ ముది రాజ్ కమిటీ జిల్లా కన్వీనర్ సుంకర నాగేశ్వరరావు, 5, 6, 7 వార్డులకు చెందిన పసుపుల రమేష్‌రెడ్డి, పాలగిరి సుధాకర్‌రెడ్డి, ఎస్.నరసింహారెడ్డి, అంకాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయం: అఫ్జల్‌ఖాన్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : వైఎస్ కుటుంబానికి గత 24 సంవత్సరాలుగా విధేయుడిగా సేవలందించ డమే తనకు శాపంగా మారిందని కడప అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి అఫ్జల్‌ఖాన్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీలో తనకు న్యాయం జరగదనే భావించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ఆయన వెల్లడించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2000 సంవత్సరం నుంచి వైఎస్ కుటుంబానికి విధేయుడిగా ఉన్నా తనకు టికెట్ దక్కలేదని అన్నారు. 2009లో టికెట్ కూడా దక్కలేదన్నారు. 2014లో ఎమ్మెల్యే టికెట్ కావాలని జగన్మోహన్ రెడ్డిని అడిగితే సర్వేలో తన పేరు రాలేదని చెప్పి టికెట్ నిరాకరించారని అన్నారు. ఎన్నికల తర్వాత ఎమ్మెల్సీ ఇస్తాను హామీ నిచ్చి మోసం చేశారన్నారు. 2019 ఎన్నికల్లో వైసీపీ గెలిచి జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత తాను అడిగినా అడగక పోయినా తనకు పదవి ఇస్తారనే ఆశ నిరాశగా మిగిలిందన్నారు. ఐదేళ్ల పాలనలో తనకు న్యాయం చేయాలనే ఆలోచన జగన్మోహన్‌రెడ్డికి రాకపోవడం బాధాకరమన్నారు. తనకు వైసీపీలో పదవులు ఇస్తారని, న్యాయం చేస్తారన్న ఆశించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. వైసీపీలో నమ్మినవారికంటే నమ్మించే వారికే పదవులు ఇస్తారని అర్థమైందన్నారు. తనలాంటి వారికి 2011లో ఛీత్కారాలు, అవమానాలు ఎదురవుతాయని తెలిసిం దన్నారు. బీజేపీతో కలవమనే జగన్మోహన్‌రెడ్డి హామీతో తాను వైసీపీలో చేరానన్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సిఏఏ, ఎన్ఆర్సి, ట్రిపుల్ తలాక్ బిల్లులకు జగన్ ఆమోదం తెలపడం బాధ కలిగించిందన్నారు. రాష్ట్రంలో దేశంలో సుస్థిరత ఏర్పడాలన్నా, ప్రజలందరూ అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పార్టీలకు అతీతంగా గత 25 సంవత్సరాలుగా నగర ప్రజలకు సేవ చేస్తున్న తనను ఆదరించి గెలిపించాలని వేడుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను 60వేల ఓట్ల మెజార్టీతో, కడప పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న వైఎస్ షర్మిలను ఆరు లక్షల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణుప్రీతమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అలీఖాన్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెం విజయ భాస్కర్, సయ్యద్ సలావుద్దీన్, ఎంపి. సురేష్, సుజాతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్య తేజ స్కూలు విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణ కేంద్రంలోని బేతెల్ కాలనీలోగల దివ్య తేజ స్కూల్ విద్యార్థులు ఫలితాలలో ప్రభంజనం సృష్టించినట్లు విద్యాసంస్థల అధినేత నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం విడుదలైన ఫలితాలలో దివ్యశ్రీ అనే విద్యార్థిని 593 మార్కులు, అదేవిధంగా ఫక్రి ఫైజా అనే విద్యార్థిని 593 మార్కులు సాధించినట్లు తెలిపారు. అంతేకాకుండా 580 పైన మార్కులు ఆరు మంది సాధించినట్లు తెలిపారు.

నిరాడంబరంగా నామినేషన్ దాఖలు చేసిన శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి వైఎస్ఆర్ సి పి ఎంఎల్ఏ అభ్యర్థిగా గడికోట శ్రీకాంత్ రెడ్డి నిరాడంబరంగా సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. రాయచోటి లోని (ఆర్ డి ఓ కార్యాల యం) రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయం లో ఉదయం 11 గంటలకు రిటర్నింగ్ అధికారి రంగస్వామి కి ఎం ఎల్ ఏ శ్రీకాంత్ రెడ్డి రెండు సెట్ల నామినేషన్లును అందచేశారు. సోమవారం ఉదయం 10.45గంటలకు రాయచోటిలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయం నుంచి మాజీ ఎంఎల్ఏ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ కో ఆప్షన్ సభ్యులు అలీ నవాజ్ ఖాన్,పినతండ్రి గడికోట కుమార్ స్వామి రెడ్డి, న్యాయవాది జివి రాఘవరెడ్డి లు వెంట రాగా, నిరాడంబరంగా, నిబద్ధతతో బయలు దేరి ఆర్ డి ఓ కార్యాలయానికి చేరుకున్నారు.నామినేషన్ కార్యక్రమానికి బయలు దేరిన శ్రీకాంత్ రెడ్డి కి అన్ని మండలాల పరిధిలోని పార్టీ నాయకులు, పెద్దలు ,కార్యకర్తలు, అభిమానులు దీవెనలు, శుభాకాంక్షలు అందచేశారు..

నామినేషన్ దాఖలు చేసిన ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మొదట ముక్తి రామలింగేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం కన్యకాపరమేశ్వరి దేవి ఆలయం, చౌసెన్ పలి దర్గా, శివాలయం, హస్నమ్మ చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. వైకాపా నాయకులు, కార్యకర్తలతో పెద్దఎత్తున బయలుదేరి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని రిటర్నింగ్ అధికారి కొసర బానుకు తన నామినేషన్ పత్రాలను అందజేశారు.

వైసీపి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించుకుందాం

విశాలాంధ్ర -పులివెందుల : మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచారంలో భాగంగా జంగంపల్లి కొత్త రోడ్ వనిపెంట, ఇరమడక మైదుకూరు అసెంబ్లీ పరిధిలో గల గ్రామాలలో కాపునాడు ప్రచారం చేశారు. ఈసందర్భంగాపార్లమెంట్ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డిని, రఘురాం రెడ్డిని బలిజలంతా ఓట్లు వేయాలని ఇంటింటికి పులివెందుల నుండి బలిజ సంఘ నాయకులు మైదుకూరు నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా మైదుకూరు నియోజకవర్గ బలిజ కుటుంబాలంతా వైయస్ఆర్సీపీ వెంటే ఉన్నారని, వారి నుండి మంచి స్పందన వస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు గండి దేవస్థానం చైర్మన్ కావలి కృష్ణ తేజ పులివెందుల గ్రూప్ దేవస్థానం కమిటీ మెంబర్ బత్తెన శేఖర్ కాపునాడు ప్రధాన కార్యదర్శి ఆలమూరు పెద్ద వీరయ్య కావలి హరినాథ్ ఎక్స్ ఎంపిటిసి మాచునూరు సుబ్రమణ్యం ఇరమడక దేవస్థానం చైర్మన్ శ్రీకాంత్ మైదుకూరు రూరల్ భూమిరెడ్డి శ్రీనివాసులు చిన్న వీరభద్రుడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

నేడు ఆసర్ల గంగమ్మ తిరుణాల..ఘనంగా ఏర్పాట్లు



విశాలాంధ్ర-గాలివీడు: ఏటిగడ్డ ఆసర్ల గంగమ్మ తిరుణాల మంగళవారం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాటాడుతూ గాలివీడు మండల కేంద్రంలోని కుషావతి నదీ తీరాన వెలసిన అసర్ల గంగమ్మ జాతర సందర్భంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం సిద్దల కూడు నైవేద్యంతో ప్రారంభమయ్యే జాతర రాత్రికి నిండు తిరుణాలగా మారుతుందన్నారు. భక్తులు చాందినీ బండ్లను అలంకరించి గ్రామోత్సవం నిర్వహిస్తారు. బుధవారం ఉదయం మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులను చెల్లించుకుంటారు.

ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించండి

ఎమ్మెల్యే అభ్యర్థి భవనాసి.వెంకట సుబ్బరాయుడు

విశాలాంధ్ర-సిద్దవటం : బద్వేలు అసెంబ్లీ నియోజవర్గం సమాజ వాది పార్టీ తరపున నేను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని కావున బద్వేలు నియోజకవర్గ ప్రజలు అందరూ ఈ దళిత బిడ్డను ఆదరించాలని బద్వేలు నియోజకవర్గ సమాజ్‌వాది పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భవనాసి వెంకట సుబ్బరాయుడు పేర్కొన్నారు. అనంతరం వారు సోమవారం రోజున బద్వేల్‌లో సమాజ్వాది పార్టీ బద్వేలు ఎమ్మెల్యే అభ్యర్థి భవనాసి.వెంకట సుబ్బరాయుడు సమాజవాది పార్టీ తరపున నామినేషన్ వేయడం జరిగిందని అన్నారు. అనంతరం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నేను మీ దళిత బిడ్డను సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిని బద్వేలు నియోజవర్గ ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను .. కావున బద్వేలు నియోజవర్గ ప్రజలందరూ. నన్ను ఆశీర్వదించండి. కావున సైకిల్ పంపుకు మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి నన్ను గెలిపించండని వారు కోరారు.

ఇండిపెండెంట్ అభ్యర్థి సగబల రామంజనమ్మ ఎన్నికల నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-కడప/కొండాపురం : కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం మండలం, వెంకయ్య కాలవ గ్రామం నందు నిషిస్తున్న సగబల రామాంజనమ్మ సోమవారం జమ్మలమడుగు అసెంబ్లీ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థి గా జమ్మలమడుగు రిటర్నింగ్ ఆఫీసర్ కు నామినేషన్ దాఖలు ఇవ్వడం జరిగింది. సగబల రామంజనమ్మ పలు సేవా కార్యక్రమాలు చేసి ఒక దళిత మహిళా గా అందరి మన్నలను పొందింది. కొండాపురం మండలంలో మంచి పేరు ఉన్న ఆమె అందరు అదరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగాం శివ (లాయర్) రోజా, అరుణ్, కళ్యాణ్, కొండాపురం, తిమ్మాపురం, వెంకయ్య కాలవ గ్రామస్తులు పాల్గొనడం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైసీపీకి 'అంబటి' రాజీనామా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామానికి చెందిన మాజీ ప్రభుత్వ సలహాదారు అంబటి కృష్ణారెడ్డి సోమవారం తన వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబుకు రాజీనామా పత్రాన్ని సమర్పించినట్లు అంబటి తెలిపారు. తనతో పాటు తిప్పలూరు గ్రామ సర్పంచ్ అంబటి పార్వతమ్మ కూడా వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా సుదీర్ఘకాలం వైఎస్ కుటుంబం వెంట నడిచిన అంబటి తిప్పలూరులోని తన స్వగృహం ముందు భాగాన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేసుకున్నారంటే వైఎస్ కుటుంబ విధేయుడు అంబటి అని చెప్పకతప్పదు. ఆయన త్వరలోనే ఏ పార్టీలో చేరేది ప్రకటించనున్నట్లు తెలిసింది.

పదవ ఫలితాలలో బాలవికాస్ విద్యార్థుల విజయ దుందుభి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో బాలవికాస్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు విజయ దుందుభి మోగించారని సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించుటలో బాలవికాస్ ఎప్పటికి ముందంజలోనే ఉంటుందని ఆపాఠశాల డైరక్టర్ గంగయ్య కరస్పాండెంట్ సుబ్బరాయుడు తెలియజేశారు. ఈ మేరకు సోమవారం బాలవికా స్కూల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ . ఈ విద్యా సంవత్స రంలో 150 మంది విద్యార్థులు హాజరు కాగా 15 మందికి ప్రథమశ్రేణి, ఒకరు ద్వితియ శ్రేణి ముగ్గరు తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన్నారు. 1590 మార్కుల పైన ఇద్దరు, 580-590 మధ్యలో 10 మంది 570-500 మధ్యలో 21 మంది, 560-576 మధ్యలో 15మంది 550-560 మధ్యలో 12 మంది. 550 నుండి 593 వరకు 58 మంది, 550 నుండి 500 70 మంది. అంటే 500మార్కులు పైగా సాధించిన విద్యార్థులు 128 మంది ఉన్నట్లు గంగయ్య తెలియజేశారు. ప్రతిసంవత్సరం అద్భుతమైన ఫలితాలు సాధించుటకు శ్రమించిన ఉపాధ్యాయ సిబ్బందికి, సహకారం అందించిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం ధన్యవాదములు తెలియజేసింది.

10 ఫలితాలలో పవన్ ప్రభంజనం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని ఐటిఐ అక్కయ్య పల్లె లో ఉన్న పవన్ స్కూల్ విద్యార్థులు 10 ఫలితాల్లో సత్తా చాటారని పవన్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కరస్పాండెంట్ లెక్కల జోగిరామి రెడ్డి తెలియజేశారు. సోమవారం 10 ఫలితాలు వెలువడిన అనంతరం ఆయన మీడియాతో మాటాడుతూ. కె. దీపక్ రెడ్డి 600 మార్కులకు గాను 589 లతో స్కూల్ టాపర్ గాను, యస్. నవ్యశ్రీ 582 మార్కులతో స్కూల్ సెకండ్, యస్. అబ్దుల్ అజీజ్ 580 మార్కులతో స్కూల్ థర్డ్ మార్కులతో నిలవడం జరిగినది. 100% రిజల్ట్స్ సాధించడమే కాకుండా 100 మందిలో 60 మందికి 500 పైగా మార్కులు సాధించడమే కాకుండా 35 మంది పైగా 550 మార్కులు సాధించి మార్కుల సాధనలో పవన్ మొదటి వరుసలో నిలవడం జరిగిందని ఇంతటి రిజల్ట్స్ సాదించిన మాచిన్నారులకు అభినందనలు మరియు దీనికి తోడ్పడిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

పదో తరగతి పరీక్షల్లో 574 మార్కులతో ప్రతిభ

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని తంబలుగొంది గ్రామపంచాయతీలోని బిబి సాహెబ్ పేట గ్రామానికి చెందిన కంచర్ల శ్రీనువాసులరెడ్డి కుమార్తె కంచర్ల ఉమాదేవి ప్రభుత్వ పాఠశాల అయిన సోమేశ్వరం జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుతూ పదవతరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి అట్లూరు మండలం టపర్‌గా నిలిచిన సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర పంచాయతీరాజ్ ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి, తంబల గొంది సర్పంచ్ లోకేశ్వరి కళాశాలలో అధ్యాపకులు మెరుగైన విద్యా బోధన అందించడం ద్వారా ఎక్కువ మార్కులు సాధించేందుకు అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు.

విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదవాలి

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల కేంద్రంలో ఆరీజన్ గ్రూప్ ఆఫ్ స్కూల్ అధినేత యర్రపురెడ్డి జయమ్మ వార్షికోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి విద్యార్థిని విద్యార్థులు పాఠశాల తో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక గీతాలు డాన్సులు వేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో చమర్తి సుబ్బరాజు,పిడి నాగార్జున,రవి ఉపాధ్యాయ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ ఎస్ సి ఫలితాల్లో సాయిబాబా విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఐటిఐ సర్కిల్ వద్ద ఉన్న సాయిబాబా స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారని సాయిబాబా ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్స్ వైస్ చైర్మన్ ఎం వి సాయి సుధీర్ కుమార్ రెడ్డి తెలిపారు ఈ మేరకు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ 2023-24 ఎస్ఎస్‌సి ఫలితాలలో సాయిబాబా విద్యార్థులు విజయభేరి మ్రోగించడం జరిగిందని తెలిపారు. షేక్ మొహమ్మద్ సిద్దిక్ (593/600) మంచా వెంకట సాయి యశ్వంత్ (592/600) పోలు గీత (591/600) కుటాగుల్లా ప్రణయ్ భాస్కర్ రెడ్డి (591/600) 590 మార్కులకు పైగా "నలుగురు" విద్యార్థులు, 580 మార్కులకు పైగా 10 మంది విద్యార్థులు, 550 మార్కులకు పైగా 47 మంది విద్యార్థులు, 500 మార్కులకు పైగా 80 మంది విద్యార్థులు విజయం సాధించారు.

శ్రీ సాయి హైస్కూల్ విద్యార్థిని జి నాగేశ్వరి స్కూల్ టాపర్

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు 18 మంది ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరు అవ్వగా 18 మంది ఉత్తీర్ణులయ్యారు 100% ఉత్తీర్ణత సాధించి విజయ కేతనం ఎగురవేశారు. నాగేశ్వరి,519, తులసిరామ్ 510, శ్రీకాంత్ 506 మార్కులతో ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పోలు వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులు, విద్యార్థినిలు స్కూల్ నందు చెప్పిన విద్యాబోధన పట్టుదలతో చదివి మంచి మార్కులతో విజయకేతనం మ్రోగించారని రాబోయే రోజుల్లో ఉన్నతమైన స్థాయికి వెళ్లే విధంగా పట్టుదలతో విజయం సాధించాలన్నారు.

శ్రీ నలంద విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర- సిద్ధవటం : శ్రీ నలంద స్కూల్ విద్యార్థిని బండి యశస్విని 575 మార్కులు సాధించి స్కూల్ మొదటి స్థానంలో నిలిచినది, టీ భార్గవి 574 మార్కులతో ద్వితీయ స్థానం మరియు బి ఐశ్వర్య 564 మార్కులు సాధించి పాఠశాల తృతీయ స్థానంలో నిలిచింది అలాగే పాఠశాల నుంచి 22 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 12 మంది విద్యార్థులకు 500కు పైగా మార్కులు సాధించారు. 462 మార్కుల నుండి 499 మార్కుల మధ్య 10మంది విద్యార్థులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ బాలుగా రి వెంకటసుబ్బయ్య మరియు పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణ స్వామి తెలియజేశారు. ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

పది ఫలితాల్లో జ్ఞానోదయ విజయ ఢంకా

విశాలాంధ్ర-మదనపల్లి : పది ఫలితాల్లో జ్ఞానోద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విజయ దంక మోగించిందని ప్రిన్సిపాల్ కామకోటి ప్రసాదరావు తెలిపారు. సోమవారం వెలువడిన పది ఫలితాల్లో రెజాబాను 592 పి సౌమ్య 591 పి జహర 590 తోపాటు 590 నుండి 580 వరకు 5 మందికి 580 నుండి 570 వరకు 4 మందికి 47 460 వరకు ఇద్దరికీ 560 నుండి 550 వరకు ముగ్గురికి వేరుతో పాటు 500 పైగా 41 మంది మార్కులు సాధించాలని వీటితోపాటు తెలుగులో 100శాతం సాధించిన 8 లెక్కల్లో 100శాతం మార్కులు సాధించిన వారు పదిమంది సైన్స్ లో వంద మార్కులు సాధించిన వారు 8 మంది సోషల్ లో వంద మార్కులు సాధించిన వారు నలుగురు విద్యార్థులు తోపాటు 100శాతం వికీరణ సాధించి పట్టణంలో సంచన సృష్టించారని తెలిపారు. పది ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పాఠశాల బోధన సిబ్బందికి అభినందనలు తెలిపారు. ప్రతి ఏడాది తమ పాఠశాల ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్ర జిల్లా స్థాయిలో నిలవడం తమకెంతో గర్వకారణం అన్నారు. ఇదే ఫలితాలను ప్రతి ఏడాది సాధిస్తామని తల్లిదండ్రులకు పిల్లలకు హామీ ఇచ్చారు

10 ఫలితాల్లో వికాస్ స్కూల్ 100శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలోని ఐటిఐ సర్కిల్ అక్కయ్య పల్లెలోని వికాస్ స్కూల్ విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ హరికృష్ణ తెలిపారు. సోమవారం వికాస్ స్కూల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బి. హర్షిత రెడ్డి 592/600 సాధించి స్కూల్ టాపర్ గా నిలిచారని తెలిపారు. ఎన్.లక్ష్మీలహరి 581 మార్కులు సాధించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ ఘన విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు, కష్టపడ్డా ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

పుట్టా సమక్షంలో పలువురు టిడిపి చేరిక

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు మండలం ఎర్రపల్లె పంచాయతీకి చెందిన కరెంటు వెంకట సుబ్బయ్య, కుందేళ్ళ నడిపి వెంకట సుబ్బయ్య, బయనబోయిన నరసింహులు, బొజ్జా నరసింహులు తదితర 50 కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు భీమయ్య, కిషోర్, బొజ్జ ఓబయ్య, అంబటి శివారెడ్డి, వెంకట శివ, రమణా రెడ్డి, పెద్ద గురవయ్య, గురవయ్య, ఎర్రపల్లె వెంకట సుబ్బయ్య, రామ సుబ్బయ్య, నాగయ్య, డీలర్ శీను తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా డాక్టర్ సుధా నామినేషన్

విశాలాంధ్ర – బద్వేలు : సోమవారం ఉదయం బద్వేల్ పట్టణంలో బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్పిపి అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను పార్టీ ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి ఎమ్మెల్సీ డిసీ గోవింద్ రెడ్డి బద్వేల్ అదనపు సమన్వయ కర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో రిటర్నింగ్ అధికారి ఆకుల వెంకటరమణకు నామినేషన్ పత్రాలను అందజేశారు. అంతకుముందు సిద్దవటం రోడ్‌లోని రామాలయంలో ఎమ్మెల్యే డాక్టర్సు ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి ఎంపీ అవినాష్ రెడ్డి పూజలు నిర్వహించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్సీ గోవిందరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి వ్యక్తికి తెలిసిన వ్యక్తి అన్నివర్గాల ప్రజలు ఆదరాభిమానాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ వైఎస్ఆర్పిపి అదనపు సమన్వయ కర్త నల్లేరు విశ్వనాథరెడ్డి యువ నాయకులు ఆదిత్య రెడ్డి మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి కూడా చైర్మన్ గురు మోహన్ సుందరరామిరెడ్డి సాయి కృష్ణ గోపాలస్వామి వైఎస్ఆర్పిపి మండల కన్వీనర్లు కౌన్సిలర్లు కార్యకర్తలు అభిమానులు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం

పులివెందుల తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి

విశాలాంధ్ర – వేముల : వేముల ఎన్నికల ప్రచారం ప్రారంభించిన తెలుగుదేశం ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు ఈ సందర్భంగా వేములలో ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సీఎం జగన్మోహన్ రెడ్డిపై పలు విమర్శలు చేశారు. పులివెందులవాసి ముఖ్యమంత్రిగా ఉండి కూడా పులివెందులలో అభివృద్ధి చేయడంలో చాలా అలసత్వం వహించాడని పులివెందులలో తిరుగులేని నాయకులుగా ఏళ్ల తరబడి ఎమ్మెల్యేలు ఎంపీలుగా ఉంటూ పులివెందుల ప్రాంతానికి ఒక పరిశ్రమలు తేలేదు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేద న్నారు. మధ్యతరగతి పేద బీద కుటుంబాలకు భారంగా తయారు చేశారని ఆయన తెలిపారు. దేనినీ వదలకుండా దోచుకోవడం దాచుకోవడం తప్ప ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఈ ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని తనను గెలిపిస్తే అభివృద్ధి ఏందో చూపిస్తా అని ప్రజలకు తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి ఇంటింటా తిరుగుతూ తెలుగుదేశానికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారధిరెడ్డి మండల తెలుగుదేశం అధ్యక్షులు బ్రహ్మయ్య కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు సుష్మ బొగ్గుల భాస్కర్ రెడ్డి పులివెందుల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల రాఘవరెడ్డి పేర్ల శేషారెడ్డి సింగారెడ్డీ జయరామిరెడ్డి మాజీ ఎంపీటీసీ ఓబయ్య నల్లచెరువు పల్లి ఏసు రాజారెడ్డి చిట్టిబోయి న మహేశ్వరప వేముల మండలం బిజెపి నాయకులు అన్నారెడ్డి మల్లికార్జున రెడ్డి భాస్కర్ రెడ్డి ,నాయుడు వేంపల్లి మండలం వేముల మండలం తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

రాజకీయానికి పుట్టినిల్లు పీలేరు:మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర-పీలేరు : తమ రాజకీయానికి పుట్టినిల్లు పీలేరు అని అలాంటి పీలేరును తాము ఎప్పుడు మరువమని పీలేరు ప్రజల ఆదరణ, ఆప్యాయత,అనురాగం ఎన్నటికీ పెద్దిరెడ్డి కుటుంబం మరువలేమని హర్షధ్వానాల మధ్య మంత్రి పెద్దిరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సోమవారం తిరుపతి రోడ్డులోని ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా పేర్కొన్నారు. పీలేరు ప్రజలు ఎప్పటినుంచో పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఆదరిస్తున్నారు కాబట్టే ఈ స్థాయికి తాము ఎదిగామని తెలిపారు. జరగనున్న ఈ సాధారణ ఎన్నికలలో ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని, ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని గెలిపించి సత్తా చాటాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.

పదవ తరగతి ఫలితాలలో మండల ఫస్ట్ సుండుపల్లె

95శాతం ఉత్తీర్ణత -ఎంఈఓ వెంకటేష్ నాయక్

విశాలాంధ్ర – సుండుపల్లె : మండల వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులు హాజరు అయినవారు 547 కాగా ఉత్తీర్ణత 522 సాధించారు. మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన మొదటి ముగ్గురు అయితే మండల ఫస్ట్‌గా యస్. నూరేఉజ్మ-576 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుండుపల్లె, షేక్ అహ్మద్ ఫారీస్ 573 వశిష్ట ఉన్నత పాఠశాల సుండుపల్లె 3 యల్ ఇపి సిబా-571 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీకే రాచపల్లి,4. షేక్ .జుబేర -570 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జికె రాచపల్లె సాధించారాని మండల విద్య శాఖ అధికారి వెంకటేష్ నాయక్ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జి రెడ్డివారిపల్లె విద్యార్థిని షేక్ సమీరా 503 నిలిచారు 10వ తరగతి ఉత్తీర్ణత 95 శాతం వచ్చిందన్నారు.

పెద్దిరెడ్డి కుటుంబం నూరేళ్లు చల్లగా ఉండాలి

:ముస్లిం సోదరుల దువా

విశాలాంధ్ర-పీలేరు: ఆత్మీయత, అనురాగం,ఆప్యాయతకు మారుపేరు మనసున్న మారాజు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారి కుటుంబం,చింతల రామచంద్రారెడ్డి కుటుంబం నూరేండ్ల పాటు చల్లగా ఉండాలని పీలేరులోని ముస్లిం సోదరులు దువా చేశారు.స్థానిక ఎమ్మెన్నార్ కళ్యాణమండపం నందు కార్యకర్తల సమావేశంలోవైసీపీ యువ నాయకులు హబీబ్ బాషా అధ్యక్షతన ముస్లిం సోదరులు దువా చేశారు. మే 13 నా జరిగే ఎన్నికలలో వైస్సార్సీపీ పార్టీ తరుపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి మిద్దున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చింతల రామచంద్రా రెడ్డిలు గెలవాలని ముస్లిం సోదరులు కోరారు.

మంత్రి పెద్దిరెడ్డి చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న ఎమ్మెల్యే చింతల హ్యాట్రిక్ సాధించాలంటూ మంత్రి కితాబు

అరబిందో వారి చలివేంద్రాలు ఏర్పాటు

విశాలాంధ్ర-పీలేరు: అరబిందో ఫార్మా ఫౌండేషన్ వారి సహకారంతో పీలేరు లోని ఏపీ మాస్ ఆధ్వర్యంలో నడపబడుతున్న పీలేరు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో పీలేరులో నాలుగు చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏపీ మాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వినాయక్ రెడ్డి మాట్లాడుతూ అరబిందో ఫార్మా ఫౌండేషన్ వారు పీలేరు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ద్వారా కార్పొరేట్ సామాజిక బాధ్యతల్లో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పీలేరులోని గవర్నమెంట్ హాస్పిటల్, పంచాయతీ ఆఫీసు, క్రాస్ రోడ్ లోని పోలీస్ చెక్ పోస్ట్, మరియు ఎలమంద క్రాస్ సెంటర్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ భార్గవి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ బోధిషా వలి, సీఈఓ ప్రత్యూష, పూజిత పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థి భవానిశంకర్

విశాలాంధ్ర- రామాపురం: మండలంలో గత నెల మార్చిలో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల టాపర్గా ఆదర్శ పాఠశాల విద్యార్థి భవాని శంకర్ 574 మార్కులు సాధించారు. ద్వితీయ స్థానంలో కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థిని లిఖిత 562 మార్కులు సాధించింది. తృతీయ స్థానంలో శ్రీమన్నారాయణ పాఠశాల చెందిన అరవింద్ 546 రూప 533 మార్కులు సాధించినట్లు రామకృష్ణ తెలిపారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు 14 పాఠశాల నుంచి 349 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 261 మంది పాసయ్యారు.

కుటుంబాన్ని సరిదిద్దు కోలేని జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఎలా పరిపాలిస్తాడు

మీడియా సమావేశంలో డా : షమారెడ్డి.

విశాలాంధ్ర-పీలేరు: చిన్న కుటుంబాన్ని సరిదిద్దు కోలేని జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఎలా పరిపాలిస్తాడో చెప్పాలని, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కోడలు డా. షమారెడ్డి జగన్మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు.ఇందిరమ్మకాలనీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని మీడియా సమావేశం నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ తన తోబుట్టువు షర్మిల జగన్మోహన్ రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధిస్తుంటే పరిస్థితిని ప్రజలు గమనించాలన్నారు. పీలేరు నియోజకవర్గ పరిధిలో ఎంపీగా కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేగా కిషోర్ కుమార్ రెడ్డిను గెలిపిస్తే అభివృద్ధిని పరిచయం చేస్తారని అన్నారు. గతంలో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గ పరిధిలో కిషోర్ కుమార్ రెడ్డి చేసిన అభివృద్ధి కళ్ళకు కట్టినట్టులు కనబడుతుందని అన్నారు.

ఏకతాటిపై నేతలు

విజయం వైపుగా కూటమి అడుగులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది టిడిపి జనసేన బిజెపి పార్టీలు ప్రచారంలో దూసుకుపోతున్నారు.గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు నేతలు వరకు గెలుపే లక్ష్యంగా కసితో నిబద్ధతతో పట్టుదలతో విజయమే లక్ష్యంగా వ్యూహం పన్నారు. వైసిపి ప్రభుత్వంలో గత ఐదు సంవత్సరాలుగా ఎదుర్కొన్న అవమానాలు అరాచకాలు దౌర్జన్యాలు గుర్తు చేసుకుంటూ గెలిసి సత్తా చాటేందుకు ఉత్సాహంగా నేతలందరూ కృషి చేస్తున్నారు.తెలుగుదేశంపార్టీ క్రమశిక్షణకు గల పార్టీ అని మరోసారి రుజువు చేశారు.అధిష్ఠాన నిర్ణయమే శిరోధార్యంగా భావించి ఎటువంటి అమరికలు లేకుండా నేతలంతా ఒకే తాటిపైకి రావడంతో విజయం దాదాపు కాయమై పోయింది. తెలుగుదేశంపార్టీకి కంచుకోటగా ఉన్న రైల్వే కోడూరులో వైసీపీ పాగా వేసి కంచుకోటగా మలుచుకొన్నారు. టిడిపి కంచుకోటను మరల కైవసం చేసుకునేందుకు 2024 సార్వత్రిక ఎన్నికల్లో రైల్వేకోడూరు నియోజకవర్గంలో కూటమి జెండా ఎగరవేసేందుకు దిగ్గజ నేతలు ముక్కా రూపానంద రెడ్డి, బత్యాల చంగల్ రాయు లు, కస్తూరి విశ్వనాథనాయుడు, మాచినేని విశ్వేశ్వరనాయుడు వ్యూహాత్మకంగా ఎత్తుగడలు వేశారు. గత ఎన్నికల కంటే భిన్నంగా నిర్ణయాలు తీసుకుంటే తప్ప లేకుంటే గడ్డక్కే పరిస్థితులు లేవని నేతలందరూ ఒక తాటిపైకి వచ్చారు.కొత్త ప్రయోగానికి తెరలేపారు. అధికారపార్టీకి ప్రజల్లో ఉన్న అసమ్మతిని కూటమి సానుకూలంగా మార్చుకునేందుకు పక్కా ప్రణాళిక రచిస్తూ నేతలను సమన్వయ పరుస్తూ నాయ కులలో కార్యకర్తలలో నూతన ఉత్సాహాన్ని నింపారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రతి గడపకి వెళ్లి తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించి కూటమి అభ్యర్థులు విజయంతో రాష్ట్రంలో అభివృద్ధి మలుపు తిరుగుతుందని ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. నియోజకవర్గంలో కూటమి ప్రచారాలు ఊపందుకున్నాయి.

జగన్ తరుపున నామినేషన్ దాఖలు చేసిన వైయస్ మనోహర్ రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల అసెంబ్లీ వైసిపి అభ్యర్థి గా జగన్మోహన్ రెడ్డి తరపున వైసిపి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి నామినేషన్ పత్రాలు సోమవారం దాఖలు చేశారు. ఆ మేరకు ఆయన నామినేషన్ పత్రాలను స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఎన్నికల అధికారికి సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన సీఎం జగన్ మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తారన్నారు. రాష్ట్రవ్యాప్తం గా జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నా ఆకాంక్ష బలంగా ఉందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగా లంటే జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా జగన్, అలాగే కడప లోక్ సభ అభ్యర్థిగా ఎస్ అవినాష్ రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు ను, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ని గెలిపించాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఓటర్లను కోరారు.సోమవారం ఓబనపల్లి గ్రామపంచాయతీలోని ఎర్రమిట్ట, అరుంధతివాడ, హరిజనవాడ తదితర ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి వైసిపి అభివృద్ధి పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమమే వైసిపికి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కొండ్రెడ్డి శిద్దయ్య, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, కోడూరు ఉప సర్పంచ్ తోట శివసాయి, ఎంపిటిసి లు రౌఫ్, ఆంజనేయులు, నాగులునా యుడు, నాగేశ్వరనాయుడు, కనపర్తి ఈశ్వరయ్య, సత్యాల చంగల్ రాయులు, జయచంద్రరాజు, ధనంజయనాయుడు, సర్పంచులు ఎంపిటిసి లు,వార్డు మెంబర్లు, మహిళలు తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

టెన్త్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన అక్షర విద్యా కుసుమాలు

విశాలాంధ్ర - రాజంపేట: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అక్షర విద్యార్థులు అత్యుత్తమ సాధించినట్లు కస్పాండెంట్ మద్దిపట్ల విజయ చాముండేశ్వరి సోమవారం తెలిపారు. పాఠశాల స్థాపించిన అనతి కాలంలోనే వరుసగా రెండోసారి పదవ తరగతి ఫలితాల్లో అక్షర విద్యా కుసుమాలు ప్రభంజనం సృష్టించారన్నారు. వీరిలో సఫియా 591/600,భారతి 591/600,నవ్య శ్రీ 591/600 మార్కులు సాధించారని, పరీక్షకు హాజరైన ప్రతి ఇద్దరిలో ఒక్కరికి 550 మార్కులు సాధించారన్నారు. వారు మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా అక్షర స్కూల్ విద్యార్థులు మంచి మార్కులు సాధించడం సంతోషదాయకమన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు మించి ఇక్కడ నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఇందుకు నిదర్శనం నేడు వెలువడిన ఫలితాలే అన్నారు. విద్యార్థు లు పై చదువుల్లో ఇంకా మంచి ర్యాంక్ లు సాధించి, చరిత్ర సృష్టించాలని ఆకాంక్షించారు. మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపక బృందానికి వారు ధన్యవాదాలు తెలియజేశారు.

అట్టహాసంగా పి.రవిరెడ్డి నామినేషన్

విశాలాంధ్ర - కమలాపురం : శాసనసభ్యులు పి.రవి రెడ్డి ఆయన సతీమణి చింతకొమ్మదిన్నె జడ్పిటిసి సభ్యుడు నరేన్ రామానుజన్ రెడ్డి కుమార్తె అల్లుడు కుటుంబ సభ్యులతో సోమవారం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానుల మధ్య అట్టహాసంగా నామినేషన్ పత్రాలను దాఖలా చేశారు. అంతకు ముందే పి రవి రెడ్డి నివాసంలో ఇష్టమైన దైవం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు అక్కడ నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానుల స్థానిక ఎన్నికల అధికారి కార్యాలయం చేరుకొని ఎన్నికల అధికారి గణేష్ కుమార్ కు నామినేషన్ పత్రం సమర్పించారు అనంతరం పి రవి రెడ్డి మాట్లాడుతూ కాలర్ ఎగరేసుకొని ప్రజల్లోకి వెళ్లే అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు. తెలిపారు.ఏ ప్రభుత్వానికైనా ప్రజావ్యతిరేకత మామూలుగా ఉంటుంది. కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చేసిన సంక్షేమం అభివృద్ధి ద్వారా వ్యతిరేకత ధరిదాపుల్లో కూడా లేదని అన్నారు వారు వీరు అని లేకుండా ప్రాంతాల విభేదాలు లేకుండా జగన్మోహన్ రెడ్డికి అనూహ్య స్పందన ప్రజల నుంచి లభిస్తుంది గుర్తు చేశారు. ప్రజలు ఈసారి సైలెంట్ రిజల్ట్ వైఎస్ఆర్పి ఇస్తారు అన్నారు. పార్టీ అధ్యక్షులు చెప్పిన 175 సీట్లకు 175 ప్రజలు తమ మద్దతు తెలిసే తెలిపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు గతంలో సిద్ధం సభల్లో లక్షలాదిమంది వచ్చి ప్రజల ఆశీర్వదిస్తున్నారు. విషయం అందరికీ తెలిసిందే అన్నారు. నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే కావడానికి సోమవారం నామినేషన్ దాఖలు. చేశారు. పనిచేసిన ఎమ్మెల్యేగా పనిచేసిన పార్టీ తరపున పోటీ చేసే ఎమ్మెల్యేగా నన్ను పెద్ద ఎత్తున ప్రజలు ఆశీర్వదిస్తారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్ మోహన్ రెడ్డిని, ఎంపీ అవినాష్ రెడ్డిని, ఎమ్మెల్యేగా రవిరెడ్డి రెడ్డి అను నన్ను ఆశీర్వదించండి. అని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి వైఎస్ఆర్పి రాష్ట్ర నాయకుడు కాశీభట్ల సాయినాథ్ శర్మ మైనారిటీ కమిషనర్ సభ్యుడు హిదాయిల్ ఎస్ ఆర్ టి మైనారిటీ ఉపాధ్యక్షుడు ఇస్మాయిల్ నగర వైస్ చైర్మన్ సాదిక్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 10వ తరగతి పరీక్షా ఫలితాలలో గీతాంజలి విద్యార్థు లు ప్రభంజనం సృష్టించారని కరస్పాండెంట్ శివ రామిరెడ్డి, హెడ్ మాస్టర్ సూర్యకుమారి లు పేర్కొన్నారు. జ్ఞాన ప్రసూన 580మార్కులు సాధించగా, సంజయ్ చరణ్ 574 మార్కులు సాధించారని, 22మంది 500కు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

పది ఫలితాల్లో మెరిసిన ప్రభుత్వ విద్యార్థులు

577 మార్కులు సాధించిన బాయ్స్ హైస్కూల్ విద్యార్థి

విశాలాంధ్ర-గాలివీడు: పదో తరగతి పరీక్షల్లో గాలివీడు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు మెరిసారు.సోమవారం విడుదలైన ఫలితాల్లో పది మంది విద్యార్థులు 500 కుపైగా మార్కులు సాధించి ప్రతిభ చాటటం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొహిద్దీన్ హర్షం వ్యక్తం చేశారు.మొత్తం 142 మంది పరీక్షలకు హాజరవ్వగా 103 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.వారిలో కె.మణికంఠ (577), ఇ.జస్వంత్ (575),వై.తేజవర్ధన్ (552), ఎస్. అభిలాష్ (539), ఎస్. సుధాకర్ రెడ్డి(533), ఏ.భవనిత్ (528),ఎమ్. తరుణ్ నాయక్(527), ఎమ్.శ్రీనాథ్ (524),ఎమ్.కిషోర్ నాయుడు (522), డి.సతీష్ రెడ్డి(503) మార్కులతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రతిభ చాటారన్నారు. అలాగే గాలివీడు మండలకేంద్రంలోని బాలికోన్నత పాఠశాల విద్యార్థిని సంధ్య(573), ఉర్దూస్కూల్ విద్యార్థిని ఎస్.మాఫియా(548), కేజీబీవి పాఠశాల విద్యార్థిని కె.స్వాతి (549),ఎగువ గొట్టివీడు హైస్కూల్ విద్యార్థిని ఏ.విజితమ్మ(565), నూలివీడు హైస్కూల్ విద్యార్థిని ఏ.ఉమాదేవి (535), నూలివీడు ఉర్దూస్కూల్ విద్యార్థిని ఎస్. నస్రీన్(510) మార్కులతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులతో మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల ఎంఈఓ పిల్లి నాగరాజు సంతోషం వ్యక్తం చేశారు.

టెన్త్ ఫలితాల్లో చరిత్ర సృష్టించిన కడప ఈ టెక్నో నారాయణ విద్యార్థి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని రాజారెడ్డి వీధిలో ఉన్న నారాయణ ఈ టెక్నో పాఠశాలలోని విద్యార్థిని ఎస్ సఫియా 597/600, మార్కులతో జిల్లా మొదటి స్థానం, రాష్ట్రంలో మూడవ ర్యాంకును సాధించి అపూర్వ ఘట్టానికి తెరలేపింది. ఈ ఆనంద క్షణాలను పంచుకుంటూ కడప జిల్లా ఏజీఎం బి చెన్నకేశవరాజు మాట్లాడుతూ 597 మార్కులను సాధించిన ఎస్ సఫియాకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ అపూర్వ ఘనవిజయాలు నారాయణ విద్యార్థులకే సొంతం అని, ఎంతో ప్రణాళికాయుతమైన సాధన, నిపుణులైన ఉపాధ్యాయ బృందం యొక్క కృషి,నిరంతర పర్యవేక్షణ, ఇలాంటి మహత్తర ఫలితాలకు నారాయణ విద్యాసంస్థలు నెలవు అని కొనియాడారు. అలాగే కార్యక్రమంలో కడప జిల్లా డీజీఎం రామ మోహన్ రెడ్డి కళాశాల డీన్ శ్రీ చంద్ర కిషోర్ రెడ్డి గారు పాల్గొని చరిత మరువని విజయాలు నారాయణ విద్యార్థుల సొంతమని వారి అభ్యున్నతికి, ప్రగతికి, నిరంతరం నారాయణ యాజమాన్యం తోడ్పాటు అందిస్తూనే ఉంటుందని, ఇంతటి విజయం సాధించిన విద్యార్థిని తల్లిదండ్రులని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ చంద్రశేఖర్ గారు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులను అభినందించి ఆశీర్వదించి హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేశారు.

టెన్త్ ఫలితాల్లో పీస్ స్కూల్ విద్యార్థుల విజయదుందుభి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ (22.4.2024) న విడుదలైన పదవ తరగతి ఫలితాలలో స్థానిక మరియాపురం నందు గల కడప పీస్ స్కూల్ విద్యార్థులకు పది మంది విద్యార్థులకు పైగా 500 పై చిలుకు మార్కులు వచ్చినాయి, అలాగే మిగతా విద్యార్థులందరు కూడా మొదటి శ్రేణిలో పాస్ అయ్యారు అని పీస్ స్కూల్ డైరెక్టర్ సయ్యద్ గౌస్ పీర్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మా పాఠశాలలో అకడమిక్ సబ్జెక్టు లతో పాటు, లూఘా, నాహు, తైరుసుల్ ఆలం, సర్ఫ్, తౌహీద్, దుఆ, స్పీచ్ ఆదాబ్ వంటి అరబిక్ అరబిక్ కన్వర్షేషన్ భోదించడం జరుగుతుంది. అందులో సయ్యద్ ఇస్మాయిల్ 560 స్కూల్ మొదటి ర్యాంక్, సయ్యద్ ఆలియా 553 రెండవ ర్యాంక్, షేక్ జువేరియా సదాఫ్ 547 పీ. నూర ఖానం 547 మూడవ స్థానం లో నిలిచారు. మొదటి, రెండవ, మూడవ స్థానాలను కైవసం చేసుకున్న విద్యార్థులను అభినందించారు.